త్రివర్ణ శోభితం..



స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

స్వాతంత్య్ర దినోత్సవ సంబురాలు సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పించారు. స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి త్యాగాలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్‌



వైరా: మున్సిపల్ కార్యాలయంలో..



సత్తుపల్లి: జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, తదితరులు



మధిర: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ రాంబాబు, ఉద్యోగులు



సత్తుపల్లిటౌన్: కోర్టులో..



వైరారూరల్: మండల పరిషత్ కార్యాలయంలో..



కల్లూరు: జెండా ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



సత్తుపల్లిరూరల్: గంగారం 15వ బెటాలియన్‌లో..



ముదిగొండ: పోలీస్‌స్టేషన్‌లో..



కొణిజర్ల: తహసీల్దార్ కార్యాలయంలో..



ఎర్రుపాలెంలో..



కల్లూరురూరల్: తహసీల్‌లో..



పెనుబల్లిలో..



చింతకానిలో..



కారేపల్లి: సొసైటీ కార్యాలయంలో..



బోనకల్‌లో..



తల్లాడ: తహసీల్దార్ కార్యాలయంలో..



వేంసూరులో..

బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం



చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

చింతకాని: మండలంలోని చిన్నమండవకు చెందిన కాశిమాల వెంకటి – సుభద్ర దంపతులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క రూ.10 లక్షల పరిహారం చెక్కు అందజేశారు. జూలై 4వ తేదీన వీరి కుమారులు నాగగోపి, నందకిషోర్ చిన్నమండవ మున్నేటిలో మునిగి మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన సాయాన్ని ఖమ్మం పరేడ్ గ్రౌండ్‌లో భట్టి శుక్రవారం అందజేశారు. ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీలో ఎగరని జెండా

ముదిగొండ: మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు జాతీయ జెండా ఎగురలేదు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ నాయకుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పిస్తుంటే, ఎంఆర్‌సీలో మాత్రం దానికి విరుద్ధంగా జరిగింది. మండల విద్యా వనరులకు ప్రభుత్వ నిధులున్నా కనీసం జాతీయ జెండా ఎగురవేయడంలేదని విద్యాశాఖ అధికారుల తీరుపై స్థానికులు విమర్శిస్తున్నారు. దీనిపై ఎంఈఓ రమణయ్యను వివరణ కోరగా గత ఐదేళ్ల నుంచి ఇక్కడ జెండా ఎగరవేయడం లేదని, జెండా గద్దే, కర్ర లేవని చెప్పడం గమనార్హం.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొణిజర్ల: మండలంలోని పెద్దగోపతి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఏఈ ఆర్ సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బోనకల్: మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫారసుతో మంజూరైన లబ్ధిదారులకు రూ.30 లక్షల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గాలి దుర్గారావు, బీపీ నాయక్, ఆత్మాకమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, తోటపల్లి స్వామి, మరీదు శ్రీను, భూక్యా భద్రూనాయక్, ఉమ్మనేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడికి నివాళి..



నివాళులర్పిస్తున్న నాయకులు

కారేపల్లి: కారేపల్లి బస్టాండ్ సెంటర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ నాయకులు జడల వెంకటేశ్వర్లు మృతి చెందగా శుక్రవారం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వెంకటేశ్వర్లు మృతదేహాన్ని కారేపల్లిలో సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బాణోతు చంద్రావతి, దుండిగల రాజేందర్, మంజుల తదితరులు ఉన్నారు.

ఏఎస్సైకు..

కారేపల్లి: మహబూబాబాద్ జిల్లా గార్ల పోలీసు స్టేషన్‌లో ఎఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కారేపల్లి గ్రామానికి చెందిన షేక్ నూరుద్దీన్ మృతిచెందగా పలువురు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

విజేతలకు 'నవతరం' బహుమతులు

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో శుక్రవారం నవతరం సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ఎస్సై ఎం.రమేష్‌కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవాధ్యక్షుడు దోమలు సామేలు, మండల కమిటీ అధ్యక్షుడు కోటా లోకేశ్వరరావు, ధాన కార్యదర్శి మేకల రమేష్, ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు, కోశాధికారి సగ్గుర్తి ముత్యాలరావు, తదితరులు ఉన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు..



అధికారులతో మాట్లాడుతున్న అజయ్‌యాదవ్

పెనుబల్లి: విధులపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కల్లూరు డివిజన్ సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్ అన్నారు. ఈ మేరకు స్థానిక తహసీల్ శుక్రవారం సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది సమావేశంతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేసి ఏ రోజుకా రోజు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. మండల ప్రజల సమస్యలు, దరఖాస్తులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూ భారతి సమస్యలను తహసీల్దార్ పరిధిలోనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యనారాయణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల వితరణ



విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న దాతలు

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతలు ఐదు సైకిళ్లను వితరణగా అందజేశారు. పాఠశాలకు ఎస్సీ కాలనీ దూరంగా ఉండడంతో విద్యార్థులు రావడం కష్టతరంగా మారడంతో దాతలు స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం సైకిళ్లను వితరణగా అందజేశారు. అదే విధంగా కలకోట పాఠశాలకు మైక్‌సెట్‌ను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భాగ్యలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కొణిజర్ల: నగదు పురస్కారం, షీల్డ్ అందజేస్తున్న రమేష్, హెచ్‌ఎం అజిత

నగదు పురస్కారం..

కొణిజర్ల: మండలంలోని తుమ్మలపల్లి జెడ్పీ పాఠశాలలో గతేడాది పదోతరగతి ఉత్తమ ప్రతిభ కనబర్చిన బాలబాలికలకు గ్రామానికి చెందిన అనుమోలు నరసయ్య, రాధమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు అనుమోలు రమేష్ నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.అజిత, కట్ల సత్యం, దేరంగుల బ్రహ్మం, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, అనుమోలు నరేష్, తదితరులు పాల్గొన్నారు.



చింతకానిలో..

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువుతూ విద్యాభివృద్ధిని సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి దేవి, గండేపల్లి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం, మత్కేపల్లి ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శెట్టి మనోహర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్ఞాపికలు, నగదు బహుమతులను అందజేశారు. రామకృష్ణాపురం పాఠశాలలో శెట్టి మనోహర్ ఫౌండేషన్, మత్కేపల్లి పాఠశాలల్లో గ్రామపెద్దల సహకారంతో నగదు బహుమతులను అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు కృష్ణవేణి, బొల్లికొండ మంగమ్మ, శెట్టి మనోహర్ ఫౌండేషన్ సభ్యులు శెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంటపొలాలు



బోనకల్: చెరువును తలపిస్తున్న వరిపొలాలు



తల్లాడ: ఉధృతంగా ప్రవహిస్తున్న కల్లూరు వాగు

బోనకల్: నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలు నీటమునిగాయి. పెద్ద బీరవల్లి రెవెన్యూ పరిధిలోని పొలాలు పెద్దవాగు ఉధృతికి పూర్తిగా నీటమునిగాయి. బోనకల్ కస్తూర్బా పాఠశాల ఆవరణంలో వర్షపు నీరు నిలవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.

రెండు గ్రామాలకు రాకపోకలు బంద్

తల్లాడ: మండలంలోని వెంగన్నపేట–నూతనకల్ గ్రామాల మధ్య ఉన్న కల్లూరు వాగు వర్షానికి ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ నుంచి భారీగా వరద రావడంతో లో లెవల్ బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించింది. దీంతో వెంగన్నపేట, మువ్వాగూడూరు గ్రామాల ప్రజలు మిట్టపల్లి, నూతనకల్ గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. మరో మార్గంలో బిల్లుపాడు –రామచంద్రాపురం గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆ మార్గం నుంచి కూడా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో గ్రామాల ప్రజలకు తీవ్రఇబ్బందులు ఎదురయ్యాయి.


సత్తుపల్లి జిల్లా కోసం కృషి చేస్తా..



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

సత్తుపల్లి: సత్తుపల్లి కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో తమవంతు ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆమెను జిల్లా సాధన ఉద్యమకారులు ప్రత్యేక జిల్లా ఏర్పాటు విషయంపై ప్రస్తావించారు. పత్రికల్లో వచ్చిన జిల్లాల మార్పులు, చేర్పుల వార్తలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇప్పటికే తాను సీఎంతో మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, పింగళి సామేలు, దండు ఆదినారాయణ, బి.మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో సండ్ర



సత్తుపల్లి: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో శ్రీవారిని కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు.

తల్లాడలో వేడుకలు..

తల్లాడ: సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదినం సందర్భంగా మండలంలోని నారాయణపురంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, ప్రధాన కార్యదర్శి డి.వెంకటలాల్, జీవీఆర్, నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కోడూరి వీరకృష్ణ, నాగేశ్వరరావు, ఇంజం కృష్ణార్జున్‌రావు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా శ్రావణ పూజలు



వాసవీమాత

మధిర: పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన అర్చకులు శ్రీనివాసుల శేషాచార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. భక్తులకు అసౌకర్యం కలగకుండా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

పథకాల అమలులో తెలంగాణ టాప్



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందని, ఎన్ని అవాంతరాలు వచ్చినా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అమలు చేసి తీరుతున్నామని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు, జూలూరుపాడు, కారేపల్లి మండలాలకు చెందిన 152 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించి రూ46,61,000 చెక్కులు, అదేవిధంగా రూ.1,03,11,000 విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధితో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, రాంపూడి రోశయ్య, సూరంపల్లి రామారావు, తహసీల్దార్లు, పాల్గొన్నారు.

కాంట్రాక్టరే బాధ్యత వహించాలి



కూలిన గైడ్ వాల్వును పరిశీలిస్తున్న నాయకులు

వైరారూరల్: రెండోదశ ఆధునికీకరణ పనుల్లో భాగంగా వైరా రిజర్వాయర్ ఎడమ కాల్వకు నిర్మించిన గైడ్ వాల్వు కాంట్రాక్టర్ నిర్మాణ లోపం వలన కూలిన నేపథ్యాన కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మండలంలోని విప్పలమడక సమీపంలో కూలిన రిజర్వాయర్ ఎడమ కాల్వ గైడ్‌వాల్వ్‌ను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రెండో దశ ఆధునీకరణ పనులు భూమిలో నుండి పునాది వేయకుండా తక్కువ వెడల్పుతో కంకర, సిమెంట్ కాంక్రీట్‌తో నిర్మాణం చేయడం వలన కూలిందని విమర్శించారు. పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్‌పాపయ్య, చెన్న కేశవరావు, బాణాల శ్రీనివాసరావు, మేడా శరబంధీ, రుద్రాక్షల వెంకటయ్య ఉన్నారు.

సొసైటీల గడువు పెంపుపై హర్షం



సత్తుపల్లిటౌన్: పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్: సహకార పరపతి సంఘాల పదవీకాలాన్ని ప్రభుత్వం మరో 6 నెలల పాటు పొడిగించటాన్ని హర్షిస్తూ సత్తుపల్లి సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, ఎండి.కమల్‌పాషా, కోటా సత్యనారాయణ, అయ్యప్ప శ్రీను, వెంకటనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండలోని సొసైటీ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి, తుమ్మల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, సీఈఓ వెంకటరత్నం, కార్యాలయ సిబ్బంది జానివీయా, మరికంటి సతీష్, బాషా, కందిమళ్ల లక్ష్మయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: సహకారం సంఘాలకు గడువు పొడిగించడంపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల చిత్రపటాలకు మండలంలోని గంగదేవిపాడు సొసైటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు తూము వీరభద్రరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, కిషోర్, దీవెల కృష్ణయ్య, కోటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, అనుమోలు బుద్ధిసాగర్, గణేశల రవి, కటికి కిరణ్, శ్రీను పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..



పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు కృష్ణ ప్రసాద్

మధిర: రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల పదవీకాలం పొడిగించడంపై బీఆర్‌ఎస్ నాయకులు, మధిర రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మధిర సహకార సంఘం కార్యాలయం వద్ద డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ నాయకుడు పాలాభిషేకం చేసిన విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



ముదిగొండలో..



తల్లాడలో..